بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ  نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ  وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 27.09.2024 (Telugu)**

# కందకం (అహ్‌జాబ్) యుద్ధ నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 27.09. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు అన్హు కూడ అహ్‌జాబ్ యుద్ధంలో సంభవించిన వివరాలను తెలిపారని నేను గత ఖుత్బాలో ప్రస్తావించి ఉంటిని.

వారు (రజి) ఇట్లు తెలిపిరి. మదీనా అధిక భాగం కందకంతో సురక్షితంగా ఉండెను. రెండవ వైపు కొన్ని చిన్న చిన్న పర్వతాలు, కొన్ని పక్కా గృహాలతో పాటు కొన్ని తోటలు ఉండెను. అందుకే సైన్యం అటునుంచి అకస్మాత్తుగా దాడి చేసే అవకాశం లేకుండెను. కావున అవిశ్వాసులు పరస్పరం మాట్లాడుకొని మదీనాలో ఉన్న యూదుల తెగ బనూ ఖురైజను ఏదో ఒక విధంగా తమతో కలుపుకోవాలని తద్వారా మదీనా వరకు చేరుకునే మార్గం సుగమం అగుననే అభిప్రాయానికి వచ్చిరి. బనూ ఖురైజను తమతో కలుపుకొనుటకు ప్రయత్నించాలనే బాధ్యత బనూ నజీర్ నాయకుడైన హుయ్యి బిన్ అఖ్తబ్‌కు అప్పగించబడెను. బనూ ఖురైజ నాయకులు మొదట నిరాకరించారు. కాని హుయ్యి బిన్ అఖ్తబ్ మంచి మంచి స్వప్నాలు చూపించడంతో ఒప్పంద భంగానికి వారు అంగీకరించిరి. వాస్తవానికి బనూ ఖురైజ ముస్లింలకు మిత్ర పక్షంగా ఉండిరి. వారు స్పష్టంగా యుద్ధంలో పాల్గొనకపోయినను వారిని దాటి మదీనాపై ఎవరు దాడి చేయలేరని మాత్రం ముస్లింలు నమ్ముతుండిరి. అందుకే వారి వైపు భాగం పూర్తిగా రక్షణ లేకుండా వదిలి పెట్టబడెను. ఇటువంటి పరిస్థితిలో శత్రువులతో బనుఖురైజ చేతులు కలిపినందున మదీనాపై దాడుల ప్రమాదం చాలా పెరిగింది. ఇలాంటి పిరిస్థితులలో ముస్లింల వ్యాకులత సహజమే. దీనిని నిలువరించుటకు ప్రయత్నించుట అనివార్యమయ్యెను. అందుకే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా రక్షణ కొరకు ఐదు వందల అనుచరులను నియమించుటకు నిర్ణయించిరి. బనూఖురైజ ఒప్పంద భంగం గూర్చి ముస్లింలకు వార్త అందగానే వారి భయాందోళన రెట్టింపై వారికి స్త్రీల, పిల్లల చింత కలిగెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలిగాయనే వారు స.అ.స. హజ్రత్ సల్మ బిన్ అస్లమ్ (రజి) ను రెండు వందల మందితో, హజ్రత్ జైద్ బిన్ హార్స (రజి) ను మూడు వందల మందితో మదీనా రక్షణకు పంపిస్తు ఇట్లనిరి. రాత్రి పూట వేర్వేరు చోట్ల

పహారా ఇవ్వండి, అప్పుడప్పుడు అల్లాహు అక్బర్ అని నినాదాలు చేస్తుండండి.

ఈ సంఘటనను హజ్రత్ సాహిబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు తెలిపిరి. ఒక బుద్ధిమంతునితో దాగి లేని ఈ పరిస్థితి వలన ముస్లింలు తీవ్ర ఆందోళన, ఇబ్బందికి గురైరి. కొందరు దాంబికులు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఇట్లు అనడం మొదలు పెట్టిరి. ఓ దైవ ప్రవక్త! సల్లల్లాహు అలైహి వసల్లం నగరంలో మా గృహాలకు ఏమాత్రం రక్షణ లేదు. మీరు అనుమతించినచో మేము మా గృహాలలో ఉంటూ వాటిని రక్షించుకుంటాం. దీనికి సమాధానంగా సువార్తవాణి ఇట్లందెను. وَمَا هِيَ بِعَوْرَةٍ ۚ إِنْ يُرِيدُونَ إِلَّا فِرَارًا అనగా తమ గృహాలు సురక్షితంగా లేవనే వీరి మాట తప్పు. వాస్తవానికి వీరు రణ రంగం నుండి పారిపోవుటకు సాకులు వెతుకుతున్నారు. కొందరు బలహీనులతో పాటు కొందరు దాంబికులున్న ముస్లింల ఈ చిన్న సమూహం పోటీని ఎలా తట్టుకోగలదు? కొన్ని సార్లు చాలా క్లిష్టమైన పరిస్థితులు ఎదురయ్యేవి. ఏదో సందర్భంలో బలహీన అవకాశాన్ని వినియోగించుకొని అవిశ్వాసుల సైన్యం నగర హద్దులలో ప్రవేశించే ప్రమాందముండెను. ఈ దాడులను ముస్లింలు సాధారణంగా బాణాలతో ఎదుర్కొనేవారు.

ముస్లింల కొరకు ఈ రోజులు చాలా బాధ, ఇబ్బంది, ప్రమాదాలతో కూడుకొని ఉండెను. ఈ పరిస్థితులలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సాద్ బిన్ ముఆజ్ రజియల్లాహు అన్హు మరియు సాద్ బిన్ ఉబాదహ్ రజియల్లాహు అన్హుతో ఇట్లనిరి. మీరు కోరినచో ఘత్ఫాన్ తెగకు కొంత భూభాగమిచ్చి ఈ యుద్ధంను ముగించుకోవచ్చును. వారిద్దరు ముక్త కంఠంతో ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మేము అన్యారాధకులుగా ఉండగా ఏ శత్రువుకు ఏమియును ఇవ్వనప్పుడు ముస్లింలమై ఇప్పుడెలా ఇవ్వగలం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్ కొరకే చింతిస్తుండిరి. ఎందుకనగా వారే మదీనా అసలైన నివాసులు. బహుశా ఈ సలహాతో అన్సార్ మానసిక స్థితిని తెలుసుకోవడమే వారి ఉద్దేశమై ఉండెను. వారె బాధల వలన ఇబ్బందికి గురవుతున్నారా! ఒక వేల వారు ఇబ్బందికి గురవుతున్నచో వారికి ధైర్యం కల్పించవవలసి ఉండెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం పూర్తి సంతోషంతో వారి సలహాను స్వీకరించి, యుద్ధంను కొనసాగించిరి.

ఈ ఆందోళనకర పరిస్థితిలో వివిధ చోట్ల స్వయంగా మహా ప్రసవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హాజరయ్యేవారు. మదీనాలోని ఈ రాత్రులు తీవ్ర చలితో కూడుకొని ఉండును. ఇంతే కాక ఆకలి కష్టాలు కూడ ఉండెను. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఒకరోజు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతగా అలసటకు గురైనారనగా వారిట్లనిరి. ఎవరైనా పుణ్యాత్ముడు పహారాగా ఉన్న చో ఎంత బాగుండును! సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ (రజి) ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మీ రక్షణకు నేను పహారా ఇచ్చెదను. వారు స.అ.స. ఇట్లనిరి. ఫలానా వద్దకు వెళ్లు, అక్కడ కందకం బలహీనంగా ఉంది. అక్కడ రక్షణగా నిలబడుము. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానులైన అనుచరుల విశ్వాసము వారి స.అ.స.తో విచిత్రంగా ఉండెను. వారిలా తమును తాము ప్రవేశపెట్టుతుండగా రెండవ వైపు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రాణం కంటే వారికి అధిక ప్రాధాన్యతనిచ్చేవారు. వారెంతటి ధైర్యవంతులనగా తమ ప్రాణంను లెక్క చేయకుండా మదీనా

వాసుల పట్ల చింతిస్తుండేవారు. ఇందుకు స్వయంగా వివిధ చోట్లకు వెళ్లేవారు. బాహ్యంగా ఒక్కోసారి విశ్రాంతి తీసుకొనుటకు గుడారానికి వచ్చినను ఎక్కువ సమయం అల్లాహ్ తఆలా ఆస్థానంలో సాష్టాంగాలు చేస్తూ దుఆలు (ప్రార్థనలు) చేస్తూ కనిపించేవారు.

ఈ యుద్ధంలో హజ్రత్ సఫియ్యా రజియల్లాహు తఆలా అన్హా వీరత్వ సంఘటన కూడ లభిస్తుంది. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారిట్లు వ్రాశారు. కోట మాదిరిగా ఉన్నటువంటి ఒక ప్రత్యేక చోట స్త్రీలు, పిల్లలను ఉంచేవారు. ఏదో కారణంతో యుద్ధంలో పాల్గొనుటకు అర్హులు కాని పురుషులు మాత్రమే వారి రక్షణకు ఉండేవారు. యూదులు ఒక సందర్భంన గాఢచర్యం కొరకు తమ ఒక వ్యక్తిని ఈ వీధికి పంపిరి. అప్పుడు దైవికంగా స్త్రీల సమీపంలో ఒకే ఒక్క పురుషుడైన అనుచరుడు హస్సాన్ బిన్ సాబిత్ (రజి) ఉండిరి. అనుమానాస్పద స్థితిలో తమ నివాసం చుట్టు తిరుగుతున్నట్లు ఈ శత్రువు యూదున్ని మహిళలు చూసిరి. కావున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పుప్పమ్మ అబ్దుల్ ముత్తలిబ్ కుమార్తె సఫియ్యా (రజి) హస్సాన్ (రజి)తో అతణ్ణి హత్య చేయాలని చెప్పిరి. కాని ఇందుకు హస్సాన్ (రజి) సాహసించలేదు. కనుక హజ్రత్ సఫియ్యా (రజి) స్వయంగా ముందుకు వచ్చి ఆ యూదుణ్ణి ఎదురించి, అతణ్ణి హతమార్చి, అతని తల నరికి యూదుల వైపు విసిరేసిరి. తద్వారా యూదులు ముస్లిం స్త్రీలపై దాడి చేయుటకు ధైర్యం చేయకుండా స్త్రీల రక్షణకు ఇక్కడ అధిక సంఖ్యలో పురుషులున్నారని భావించవలెనని ఆమె ఇలా చేసిరి. నిజంగానే ఈ ఎత్తుగడ ఫలించి, యూదులు భయాందోళనకు గురై తిరిగి వెళ్లిపోయిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) కూడ ఈ సంఘటనను తెలుపుతు ఇట్లనిరి. పరిశోధనతో అతడు యూదుడని, బనూ ఖురైజ గూఢచారి అని తెలిసెను. కావున ముస్లింలు మరింత భయానికి లోనైరి. ఇక మదీనాలోని ఈ భాగం కూడ సురక్షితంగా లేదని భావించిరి. స్త్రీల రక్షణకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాధాన్యతనిచ్చిరి. పన్నెండు వందల సైనికులలోని ఐదు వందల సైనికులను నగరంలో స్త్రీల రక్షణకు నియమించిరి. కందకం రక్షణ కొరకు పద్దెనిమది, ఇరవై వేల సైన్యంను ఎదుర్కొనుటకు కేవలం ఏడు వందల సైనికులు మాత్రమే మిగిలి పోయిరి.

అమర్ బిన్ అబ్దె వుద్దను హజ్రత్ అలీ (రజి) హత్య చేసిన సంఘటన కూడ లభిస్తుంది. అమర్ బిన్ అబ్దె వుద్ద్ ఎంతటి వీరుడనగా అరబ్‌లో వెయ్యి మంది పురుషులకు సమానంగా భావించబడేవాడు. ఇతడు తన ఇద్దరు సహచరులతో కలిసి కందకంను దాటి వచ్చి, చాలా అహంకార భావంతో ఇట్లు అరిచెను. స్వర్గంను ఆశిస్తున్న ఓ ప్రజలారా! రండి నేను మిమ్ములను స్వర్గంనకు పంపుతాను లేదా మీరే నన్ను నరకంనకు పంపండి. అతడు రెండవ లేదా మూడవసారి పిలిచినప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా తమ తలపాగ హజ్రత్ అలీ (రజి) తలకు చుట్టి, తమ ఖడ్గం వారికి ప్రసాదించి ప్రార్థనలతో దీవిస్తు పోటీకి పంపిరి. అతడు పోటీకి వచ్చెను. కాని హజ్రత్ అలీ (రజి) అతణ్ణి హత్య చేసిరి. అతడు హతమైన తర్వాత అతని సహచరులు పారిపోయిరి. ఒక కథనం ప్రకారం హజ్రత్ ఉమర్ (రజి) సోదరుడు జిరార్ బిన్ ఖత్తాబ్ పారిపోతున్నప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) అతణ్ణి వెంబడించిరి. జిరార్ అకస్మాత్తుగా ఆగెను. అతడు హజ్రత్ ఉమర్ (రజి) మీద బర్ఛీతో దాడి చేస్తూ

ఆగిపోయెను. అనంతరం హజ్రత్ ఉమరను (రజి)ను ఉద్దేశించి ఇట్లనెను. నా ఈ ఉపకారాన్ని గుర్తుంచుకో, నేను నీపై దాడి చేయలేదు. జిరార్ ఉపకారామేముండగలదు. కాని అల్లాహ్ తఆలా అతనిపై ఉపకారం చేసినందున అతడు మక్కా విజయం సందర్భంన ఇస్లాం స్వీకరించెను. ఇస్లామీ యుద్ధాలలో శక్తివంచన లేకుండా పాల్గొని ధైర్యసాహసాలను ప్రదర్శిస్తూ యమామా యుద్ధంలో అమరుడయ్యెను. కొందరి దృష్టిలో అమరుడు కాలేదు. సుదీర్ఘ కాలం వరకు జీవించి ఇస్లాం స్థితిలోనే మృతి చెందెను.

మరికొన్ని కథనాల ప్రకారం అబ్దె వుద్ద్ బదులు నౌఫల్ బిన్ అబ్దుల్లాహ్ ఒక సందర్భంన హత్యకు గురయ్యెను. అతని శవం గురించి అవిశ్వాసులు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇట్లు సందేశం పంపిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం అతని శవాన్ని తిరిగి ఇచ్చినచో వారు అందుకు పది వేల దిర్హమ్‌లు చెల్లించుటకు సిద్ధంగా ఉన్నారు. ఎందుకనగా వారిట్లు భావించిరి. ఎలాగైతే మేము నాయకులనే కాక స్వయంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన్న ముక్కు, చెవులు కోసివేశామో అలాగే బహుశా నేడు ముస్లింలు మా నాయకుని ముక్కు, చెవులను కోసివేసి మా జాతిని అవమానపరుస్తారు. కాని ఇస్లాం ఆదేశాలు పూర్తిగా భిన్నంగా ఉండెను. శవాలను అవమానించుటకు ఇస్లాం అనుమతించదు. కావున అవిశ్వాసుల సందేశం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అందినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఈ శవాన్ని మేమేం చేసుకోవాలి? ఈ శవం మాకెలా పనికి వస్తుందని మేము మీతో ధర తీసుకోవాలి. తమ శవాన్ని ఎంతో ఉత్సాహంతో తీసుకెళ్లండి. దీనితో మాకెలాంటి సంబంధం లేదు.

హుజూరె అన్వర్ చివర్లో ఉపశాఖల ఇజ్తిమాలను ప్రస్తావిస్తు ఇట్లు ఉపదేశించారు. ఈ రోజులలో ప్రత్యేకంగా ప్రార్థనలలో అధిక సమయం గడపండి, దురూద్ పఠించుటకు అధిక శ్రద్ధ వహించండి. అల్లాహ్ తఆలా తామందరిని ఇందుకు అనుగ్రహించుగాక! ఇజ్తిమా ఉద్ధేశంను పూర్తి చేయుటకు కృషి చేయండి. ఆహ్లాద, ఆనంద కార్యక్రమాలలో లేదా మాటలలో సమయం గడపకండి. అల్లాహ్ అన్ని విధాలా దీనిని (ఇజ్తిమాలాను) విజయవంతం చేయుగాక!

---

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ
وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ
وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*